క్లుప్తంగా

సమస్యల పరిష్కారానికి కృషి


తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న నాగభూషణం

పెద్దవడుగూరు: మండలంలోని ప్రజల భూమి సమస్యలను, రెవెన్యూ పరమైన సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని తహసీల్దార్ నాగభూషణం పేర్కొన్నారు. సోమవారం ఆయన పెద్దవడుగూరు తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానన్నారు.

నిత్యావసరాల పంపిణీ

తాడిపత్రి టౌన్: స్థానిక రోటరీ క్లబ్ కార్యాలయంలో సోమవారం 56 మంది పేద దివ్యాంగులకు రోటరీ క్లబ్ సభ్యులు నిత్యావసర వస్తువుల కిట్లను పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షుడు షాకీర్, కార్యదర్శి కిషోర్, సభ్యులు నాగేంద్ర, రామయ్య, మద్దిలేటి, బాబు, మాబు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవం


అలంకరణలో వీరబ్రహ్మేంద్రస్వామి

పెద్దపప్పూరు: మండలంలోని నరసాపురంలో సోమవారం పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలోని మూలవిరాట్‌ను అలంకరించి పూజలు జరిపించారు. అనంతరం చిత్రపటాన్ని పల్లకీలో ఊరేగించారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఎంపీడీఓగా లక్ష్మీనారాయణ బాధ్యతలు

పెద్దపప్పూరు: యాడికి ఎంపీడీఓగా లక్ష్మీనారాయణ సోమవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం పంచాయితీ కార్యదర్శులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించి గ్రామ సచివాలయాల్లో ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉండి సేవలందించాలని సూచించారు. కార్యక్రమంలో ఈఓ ఆర్డీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎం బాధ్యతల స్వీకరణ


వీరాస్వామి

గుంతకల్లు రూరల్: వైఎస్సార్ క్రాంతి పథం మండల ఏపీఎంగా వీరాస్వామి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఏపీఎంగా పనిచేస్తున్న రామమూర్తి కళ్యాణదుర్గానికి బదిలీ కావడంతో ఆయన స్థానంలో ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ గుత్తి నుంచి బదిలీపై వచ్చిన వీరాస్వామి గుంతకల్లు ఏపీఎంగా బాధ్యతలు తీసుకున్నారు.

మున్సిపల్ ఇంజినీర్‌గా ఈశ్వరయ్య



గుంతకల్లుటౌన్: గుంతకల్లు మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా ఎస్.ఈశ్వరయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి, చైర్‌పర్సన్ భవానీ, మున్సిపల్ కమిషనర్ శేషన్నను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టణంలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరిగేందుకు కృషి చేస్తానని ఎంఈ తెలిపారు.

ద్విచక్ర వాహనం వేలం

బుక్కరాయసముద్రం: మండల కేంద్రంలోని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ (సెబ్) కేసుల్లో పట్టుబడిన ద్విచక్రవాహనాన్ని మంగళవారం వేలం వేయనున్నట్లు ఇన్‌స్పెక్టర్ హసీనా బేగం తెలిపారు. రూ.1000 డిపాజిట్ చెల్లించి, వేలంలో పాల్గొనాలన్నారు.

కంటి వైద్య శిబిరానికి స్పందన


గార్లదిన్నెలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

గార్లదిన్నె: స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో సోమవారం అనంతపురం మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో శాంతిరాం మెడికల్ కాలేజ్, జనరల్ హాస్పిటల్ సహకారంతో ఉచిత మెగా కంటి వైద్యశిబిరం నిర్వహించారు. నారాయణరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఉచిత కంటి వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో శిబిరం ఏర్పాటు చేశారు. ఈశిబిరంలో 150 మందికి ఆధునిక టెక్నాలజీతో కంటి పరీక్షలు చేసి, మందులు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ సర్పంచు షేక్షావలి, పెద్దన్న, అట్టే శ్రీనివాసులు, ధనుంజయ, ఆప్తా మాలిస్ట్ ఆది, క్యాంపు కో ఆర్డినేటర్లు ప్రకాష్, రామూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ సంక్షేమ పథకాల లబ్ధి

- 'గడప గడపకూ మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి


గుత్తి రూరల్ : సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే వై వెంకటరామిరెడ్డి


పామిడి : పామిడమ్మ ఆలయ కమ్యూనిటీహాల్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న గుంతకల్లు ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి

గుత్తి రూరల్: ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదని గుంతకల్లు ఎమ్మెల్యే వై వెంకటరామిరెడ్డి అనానరు. మండలంలోని ఊబిచెర్ల గ్రామంలో సోమవారం సాయంత్రం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేశారు. ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నారన్నారు. విద్యకు ప్రథమ ప్రాధాన్యతను కల్పించి ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులు రాష్ట్రంలోనే తొలి ర్యాంకును సాధించేలా తీర్చిదిద్దారన్నారు. మహిళాభివృద్ధే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను వారి కోసమే రూపొందించారన్నారు. అనంతరం గ్రామస్తులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో గుంతకల్లు మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి, ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి, పామిడి ఎంపీపీ బోగాతి మురళీమోహన్‌రెడ్డి, సర్పంచ్ చిదంబరి, సీనియర్ నాయకుడు శ్రీనివాసరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ రామరంగారెడ్డి, స్థానిక నాయకులు లక్ష్మీనారాయణ, నారాయణస్వామి, బేడల వెంకటరాముడు, సుభాష్‌రెడ్డి, మల్లయ్య యాదవ్, కౌన్సిలర్లు ఫరూక్, వరదరాజులు, రమణ, ఎంపీడీఓ చిత్రా శ్రీనివాసులు, తహసీల్దార్ మహబూబ్ బాషా, జెడ్పీ మాజీ సభ్యుడు ప్రవీణ్ కుమార్ యాదవ్, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

కమిషనర్ శేషన్న సేవలు మరువలేనివి

గుంతకల్లుటౌన్: గుంతకల్లు మున్సిపాలిటీ అభివృద్ధికి మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న అందించిన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవానీ కొనియాడారు. సోమవారం కౌన్సిల్‌హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సాధారణ బదిలీల్లో వెళ్తున్న కమిషనర్ శేషన్న, అసిస్టెంట్ కమిషనర్ షేక్‌మాలిక్, ఏసీపీ ఇషాక్, ఎంఈ విశ్వనాథ్, ఏఈలు షబానా, శిరీష, సీఓ సుశీలను వారు పూలమాల, శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మైమూన్, మున్సిపల్ మాజీ చైర్మన్ రామలింగప్ప, తహసీల్దార్ రాము, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, వార్డు సచివాలయాల కార్యదర్శులు, ఉపాధ్యాయులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆలయాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

పామిడి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్ని మతాలకు ప్రాధాన్యతనిస్తూ ఆలయాల అభ్యున్నతే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు వెళ్తోందని గుంతకల్లు ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక పామిడమ్మ ఆలయంలో కమ్యూనిటీ హాలు నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల మత విశ్వాసాలకు ప్రాధాన్యతనిస్తూ మతసామరస్యానికి ప్రతీకగా సీఎం జగన్ పాలన సాగుతోందన్నారు. సీఎం ఫండ్స్ నుంచి రూ.10 లక్షలతో ఆరాధ్యదైవమైన పామిడమ్మ ఆలయ కమ్యూనిటీ హాలు నిర్మాణమే ఇందుకు నిలువెత్తు నిదర్శనమన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే వైవీఆర్‌ను ఆలయ కమిటీ సభ్యులు సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పామిడమ్మను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో సీఎం ఫండ్స్ కింద రూ.10లక్షలతో నిర్మించి దలచిన కమ్యూనిటీహాల్ నిర్మాణానికి వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ భూమిపూజ చేశారు. అనంతరం ప్రజల సమస్యలకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. బెస్త కులస్తులకు సంబంధించి పామిడిమోడల్ స్కూల్ సమీపాన సర్వేనెంబర్ 336లో 2.96 ఎకరాల్లో అక్రమణలను తొలగింపజేయాలంటూ ఈ సందర్భంగా బెస్త సంఘం సభ్యులు ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల రూరల్ కన్వీనర్ కే నారాయణరెడ్డి, ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూదన్‌రెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్లు పెమ్మక చెన్నకేశవరెడ్డి, గౌరప్ప, ఓసీ విభాగం డైరెక్టర్ కుమ్మెత లక్ష్మి, బోయ రామచంద్ర, ముస్లిం మైనార్టీ నాయకులు సీ అబ్దుల్‌రజాక్, అబుసాలేహా, షెక్షావలి, ఆదామ్, జోజోడే కుమార్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మూలి నాగేశ్వర్‌రెడ్డి, 4వ వార్డు ఇన్‌చార్జ్ ఈశ్వర్‌రెడ్డి, రూరల్ సచివాలయాల కన్వీనర్ ఎం. కుమార్‌రెడ్డి, బీసీ సెల్ పట్టణ కన్వీనర్ చీమల నగేష్, పార్థసారధిరెడ్డి, వెంకటసాయిగుప్తా, నక్కా ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వైవీఆర్ ఔదార్యం

పామిడమ్మగుడి సమీపాన కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న ఓ వ్యక్తికి ఆర్థిక సాయం అందజేసి ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి ఔదార్యం చాటారు. పామిడిమ్మ వీధివాసి బోయ రామాంజనేయులు కొంతకాలంగా కిడ్నీవ్యాధితో బాధపడుతున్నాడు. ఈ మేరకు బాధితుడు తన అనారోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే వైవీఆర్ దృష్టికి తెచ్చాడు. తక్షణం స్పందించిన ఎమ్మెల్యే బాధితుడి వైద్యఖర్చుల నిమిత్తం రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు.

'స్పందన'లో రెండు వినతులు

యల్లనూరు: తహసీల్దారు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'స్పందన'లో రెండు వినతులు అందినట్లు తహసీల్దారు సుమతి తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ చంద్రశేఖర్, హౌసింగ్ ఏఈ సుప్రజ, ఐకేపీ ఏపీఎం ముత్యాలప్ప, సూపర్‌వైజర్ విజయలక్ష్మి, అధికారులు హాజరయ్యారు.

'ముందస్తు అడ్మిషన్లు అరికట్టాలి'

పామిడి: మండలంలోని ప్రైవేట్ స్కూళ్లలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ముందస్తు అడ్మిషన్లను అరికట్టాలంటూ ట్రైబల్ స్టూడెంట్స్ ఫెడరేషన్(టీఎస్ఎఫ్) జిల్లా కార్యదర్శి రవీంద్ర కోరారు. ఈ మేరకు సోమవారం స్థానిక ఎమ్మార్సీలో ఎంఈఓ జయానాయక్‌కు ఆయన వినతిపత్రం సమర్పించారు. అలాగే అధికఫీజుల వసూళ్లను నివారించాలన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు, ప్రతాప్‌కుమార్, సురేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకులకు శిక్షణ


మాట్లాడుతున్న రిసోర్స్ పర్సన్ సూర్యప్రకాష్

గుంతకల్లుటౌన్: సర్కారీ విద్యాలయాల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టి పోటీ ప్రపంచంలో విద్యార్థులు మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జ్ఞానేశ్వర్ తెలిపారు. నోడల్ రిసోర్స్ సెంటర్‌గా ఎంపికైన ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ఏర్పాటు చేసిన ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్(టీఓటీ) శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతపురం, కర్నూలు జిల్లాలకు చెందిన 8 ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులకు ఆంగ్ల మాధ్యమ బోధనలపై రిసోర్సు పర్సన్లు శిక్షణ ఇచ్చారు. టీఓటీ కోఆర్డినేటర్ మస్తాన్, అధ్యాపకులు డాక్టర్ ఆర్.నాగరాజు, డాక్టర్ పీఎస్.కిరణ్, రిసోర్సు పర్సన్ సూర్యప్రకాష్, వి.క్రిష్ణవేణి పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ


మల్లాగుండ్లలో బాధిత కుటుంబాలతో చర్చిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

యల్లనూరు: గడ్డంవారిపల్లి సమీపంలో ఈనెల 2న నీటికుంటలో ప్రమాదవశాత్తూ పడి ఇద్దరు మృతి చెందిన విషయం తెలిసిందే. సోమవారం మల్లాగుండ్లకి చెందిన అంకప్ప(58), కిరణ్ (14) మృతుల కుటుంబ సభ్యులను ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి పరామర్శించారు. బాధిత కుటుంబాలకు తక్షణ సాయం కింద రూ.20 వేలు చొప్పున అందించారు. ప్రభుత్వం నుంచి అన్ని విధాలా ఆదుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. మల్లాగుండ్లకి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు రామ్మోహన్‌రెడ్డి తల్లి మలికల ఆదెమ్మ (85) శనివారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందింది. రామ్మోహన్‌రెడ్డి కుటుంబ సభ్యులను ఆలూరు సాంబశివారెడ్డి పరామర్శించారు. కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి, జెడ్పీటీసీ భోగాతి ప్రతాప్‌రెడ్డి, కొండారెడ్డి, కృష్ణారెడ్డి, కల్లూరు ప్రతాప్‌రెడ్డి, హరిశ్చంద్రారెడ్డి , వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

భూ రక్ష పథకంపై అవగాహన

పామిడి: మండలంలోని ఓబులాపురంలో సోమవారం తహసీల్దార్ ఆర్‌వీ సునీతబాయి ఆధ్వర్యంలో జగనన్న శాశ్వత భూహక్కు-భూ రక్ష పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పథకాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వై సూర్యనారాయణ, బీసీ సెల్ రూరల్ కన్వీనర్ ఓబులాపురం ఓబులేసు, మండల సర్వేయర్ మురళీధర్, వీఆర్వో వెంకట్రాముడు, పంచాయతీ కార్యదర్శి మునీంద్ర, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

11న 'ఆదర్శ' పాఠశాల ప్రవేశ పరీక్ష

గార్లదిన్నె: స్థానిక మోడల్ స్కూల్లో ఆరో తరగతిలో ప్రవేశం కోసం ఈనెల 11న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సతీష్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మోడల్ స్కూల్లో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల హాల్‌టికెట్లు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తప్పనిసరిగా హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకొని పరీక్ష సమయంలో ఇన్విజిలేటర్‌కు చూపించాలన్నారు.

ఘనంగా ఖాదర్‌వలీ ఉరుసు


ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

గుంతకల్లు రూరల్: మండలంలోని వైటీ.చెరువు గ్రామంలో సోమవారం ఖాదర్‌వలీ ఉరుసు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలకు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలోని ముస్లిం సోదరులతో కలిసి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గంగాదేవిపల్లిలో 'వైఎస్సార్ కంటి వెలుగు'


వృద్ధులకు కంటి పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి మధుసూదనరాజు

తాడిపత్రి టౌన్: మండల పరిధిలోని గంగాదేవిపల్లిలో సోమవారం వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా 60 మంది వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు 8 మందిని కంటి ఆపరేషన్లను ఎంపిక చేసినట్లు కంటి వైద్య నిపుణులు మధుసూదనరాజు తెలిపారు. కంటి ఆపరేషన్లకు ఎంపిక చేసిన వారికి జూన్ నెలలో శస్త్ర చికిత్సలు చేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మిద్దె హనుమంతరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు గంగిరెడ్డి, చుక్కలూరు వైద్యాధికారి లావణ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రయాణికుల భద్రతకు ప్రత్యేక చర్యలు

గుంతకల్లు: రైలు ప్రయాణికుల సురక్షిత ప్రయాణానికి వివిధ విభాగాల సిబ్బంది సమర్థంగా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకున్నట్లు ఏడీఆర్‌ఎం సూర్యనారయణ తెలిపారు. సోమవారం డీఆర్‌ఎం కార్యాలయంలో డీఆర్‌ఎం వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో భద్రత సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఏడీఆర్‌ఎం మాట్లాడుతూ డీఆర్‌ఎం ఆదేశాల మేరకు డివిజన్ వ్యాప్తంగా వారం రోజులు పాటు ప్రత్యేక భద్రత చర్యలు చేపట్టామన్నారు. డివిజన్ వ్యాప్తంగా వివిధ సెక్షన్లలో సిబ్బంది విధులను పరీక్షించడానికి సంబంధిత శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని సూచించారు. జరిగిన తప్పిదాలు పునరావృత్తం కాకుండా చూసుకోవాలన్నారు. సేఫ్టీ విభాగం సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. అంతేకాకుండా సిబ్బందికి ఈ వారం రోజులు ఎలాంటి సెలవులు మంజూరు చేయరాదని ఆదేశించారు.

ఎర్రితాత ఆరాధనోత్సవాలు


మూలవిరాట్‌కు పూజలు నిర్వహిస్తున్న అర్చకుడు

బొమ్మనహాళ్: మండల కేంద్రంలోని శాంతిధామంలో సోమవారం స ఎర్రితాతస్వామి ఆరాధనోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ప్రాంత ప్రజలతో పాటు కర్ణాటక రాష్ట్రంలోని పలు ప్రాంతాల వారి ఆరాధ్యదైవం ఎర్రితాతస్వామి ఆరాధనోత్సవాలలో భాగంగా సోమవారం కలశ పూజ, గణపతి, నాందీ పూజలతో వేదపండితులు ప్రారంభించారు. ఆలయంలో మంగళవారం ఆలయంలో ఎర్రితాత సమాధికి మహాక్షీరాభిషేకం, బిల్వార్చన, పల్లకీసేవ నిర్వహించనున్నారు.

పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవుదాం


అశోక్‌పిల్లర్ సర్కిల్‌లో ర్యాలీ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి


తిమ్మంపల్లి వీధుల్లో ర్యాలీ చేస్తున్న ఆరోగ్య సిబ్బంది


గార్లదిన్నె గ్రామ సచివాలయ ఆవరణలో మొక్కలు నాటుతున్న అధికారులు

తాడిపత్రి టౌన్: పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు అవుదామని ఎమ్మెల్యే తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక అశోక్‌పిల్లర్ సర్కిల్‌లో సోమవారం హిమబిందు పర్యావరణ స్వచ్ఛంధ సేవా సంస్థ అధ్యక్షుడు రవీంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన ర్యాలీని ఎమ్మెల్యే తనయుడు హర్ష ప్రారంభించారు. అనంతరం సీబీరోడ్డు, గాంధీ సర్కిల్, యల్లనూర్ రోడ్డు, అంబేడ్కర్ సర్కిల్ వరకు ర్యాలీ చేశారు. అనంతరం పర్యావరణ పరిరక్షణపై సమావేశం నిర్వహించారు. సమావేశంలో యాడికి వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్, కౌన్సిలర్ రంగనాథరెడ్డి, నాయకులు మనోహర్‌రెడ్డి, సేవా సంస్థ సభ్యులు రమేష్‌నాయుడు, వెంకటనారాయణ, ప్రదీప్‌కుమార్, తేజేంద్ర, రంగారెడ్డి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రి టౌన్: పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ అధికారులు, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి అశోక్‌పిల్లర్ సర్కిల్ వరకు నిర్వహించడంతో పాటు మొక్కలు నాటాలని, చెట్లను పెంచాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాజేశ్వరీబాయి. మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గార్లదిన్నె: భావితరాల భవిష్యత్తుకు ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి, సంరక్షించాలని తహసీల్దార్ ఉషారాణి తెలిపారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని సచివాలయం వద్ద అధికారులు, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సాగర్ మొక్కలు నాటారు. తహసీల్దార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణను సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను వినియోగించకుండా పర్యావరణాన్ని కాపాడాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో గార్లదిన్నె సర్పంచు సబ్బమ్మ, ఎంపీడీఓ తేజోత్స్న, పంచాయతీ కార్యదర్శి రవిచంద్ర పాల్గొన్నారు.

యల్లనూరు: పర్యావరణాన్ని పరిరక్షించాలని వైద్యురాలు కీర్తన అన్నారు. సోమవారం తిమ్మంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవంపై ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు కలిసి ర్యాలీ చేశారు. వైద్యురాలు మాట్లాడుతూ చెట్లే ప్రగతికి మెట్లని, మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఐసీడీఎఫ్ బ్యానర్‌ను విడుదల చేశారు. 0 ఈనెల 5 నుంచి 17వ తేదీ వరకు ప్రతి గ్రామంలో ప్రతి ఇంటింటా తిరిగి ఐదేళ్లలోపు పిల్లలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తారన్నారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈవోలు వీరనారాయణ, ధరంసింగ్, పీహెచ్ఎన్ ధీనాకుమారి, సూపర్‌వైజర్ రాము, విజయలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్త విజయలక్ష్మి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పుట్లూరు: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సోమవారం మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టారు. తహసీల్దార్ మోహన్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు విరివిగా నాటి, సంరక్షించాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలను పెంచడం ఎంతో అవసరమని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మల్లేష్, ఈఓఆర్డీ ఆనంద్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గుత్తి: పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యతగా భావించాలని గేట్స్ ఎండీ రఘునాథ్ రెడ్డి అన్నారు. గేట్స్ ఇంజినీరింగ్ కాలేజీలో సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గేట్స్ ఆవరణలో సుమారు 200 మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో గేట్స్ డైరెక్టర్ వీకే వాణి, ప్రిన్సిపాల్ సురయ, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.


గేట్స్‌లో మొక్కలు నాటుతున్న విద్యార్థినులు

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ విద్య

గుంతకల్లు రూరల్: కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశారని ఎంఈఓ కుళ్లాయప్ప అన్నారు. సోమవారం మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు ఆయన జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ చేశారు. మండలంలో 94 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా.. వాటికి సరిపడా జగనన్న విద్యాకానుక కిట్లు ఇప్పటికే మండల కేంద్రానికి చేరాయన్నారు. వేసవి సెలవుల అనంతరం వాటిని ఆయా పాఠశాలలకు పంపిణీ చేస్తున్నామన్నారు. విద్యాసంవత్సరం ప్రారంభం కాగానే ప్రతి విద్యార్థికి 3 జతల యూనిఫాంతోపాటు, స్కూల్ బ్యాగ్, పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, బెల్ట్, బూట్లు అందజేస్తామన్నారు.

రెవెన్యూ కార్యాలయంలో పలువురు బదిలీ

శింగనమల: మండల రెవెన్యూశాఖలో పనిచేస్తున్న వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది బదిలీ అయ్యారు. తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ మంజుల, పీఏబీఆర్‌కు బదిలీ కాగా, ఇక్కడికి గార్లదిన్నె తహసీల్దార్ కార్యాలయంలో పని చేస్తున్న సీనియర్ అసిస్టెంట్ వెంకటరామిరెడ్డి బదిలీపై వచ్చారు. రాచేపల్లి వీఆర్వోగా నాగేంద్ర తాడిపత్రి నుంచి బదిలీపై వచ్చారు. కల్లుమడి వీఆర్వో ఓబిలేసు, కొరివిపల్లి వీఆర్వో జ్యోతి బుక్కరాయసముద్రం మండలానికి బదిలీపై వెళ్లారు. సోదనపల్లి వీఆర్వో పెద్దన్న నార్పల మండలానికి బదిలీ అయ్యారు.

'కౌలు రైతు చట్టాన్ని సవరించాలి'

గుంతకల్లు రూరల్: కౌలు రైతుల పంటసాగు హక్కు చట్టాన్ని సవరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ రాముకు వినతిపత్రం అందజేశారు. నాయకులు దాసరి శ్రీనివాసులు, బీ.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం పాతకౌలు చట్టాలను రద్దు చేసి 11 నెలల కాలపరిమితితో పంటసాగు హక్కు పత్రం చట్టం తీసుకువచ్చిందన్నారు. ఈ చట్టం ప్రకారం భూయజమాని సంతకం తప్పనిసరి కావడంతో అందుకు యజమానులు ముందుకు రావడం లేదన్నారు. దీని వల్ల కౌలు రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా పోతున్నాయన్నారు.

'శ్రీకృష్ణదేవరాయల పేరు పెట్టాలి'

గుత్తి: అనంతపురం నగరంలో నూతనంగా నిర్మించిన టవర్ క్లాక్ ఫ్లైఓవర్ బ్రిడ్జికి శ్రీకృష్ణదేవరాయల పేరు పెట్టాలని గుత్తి బలిజ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని బలిజ సంఘం కార్యాలయంలో సోమవారం ఆ సంఘం నాయకులు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఆ సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు మారాకుల రమణ, శ్రీకరం గోవిందరాజులు, ప్రధాన కార్యదర్శి శ్రీకరం హరి, కోశాధికారి మంజు రాయల్, సహాయ కార్యదర్శి శ్రీకరం నరేష్ మాట్లాడారు. తన పరిపాలనను స్వర్ణయుగంగా చెప్పుకునేటట్లు పాలించిన శ్రీకృష్ణదేవరాయలు పేరును ఫ్లై ఓవర్ బ్రిడ్జికి నామకరణం చేస్తే.. బ్రిడ్జికే వన్నె తెచ్చిన వారవుతారన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీకరం వెంకటేష్, శ్రీకరం రవి, ధనుంజయ, అరుణ్, రఘు, రాము , పగడాల శ్రీనివాసులు, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమ్మర్ క్యాంప్

పుట్లూరు: మండల కేంద్రంలోని గ్రంథాలయంలో సోమవారం విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ కొనసాగింది. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి జయరాముడు మాట్లాడుతూ ప్రతి రోజూ 30 మంది విద్యార్థులు సమ్మర్ క్యాంప్‌లో పాల్గొంటున్నారన్నారు.